క్లుప్తంగా

సీనియర్ సిటిజన్ల డిపాజిట్‌పై 8.3 శాతం వడ్డీ

గంగాధర నెల్లూరు: డీసీసీబీ బ్యాంకులో సీని యర్ సిటిజన్ల డిపాజిట్లపై 8.3 శాతం వడ్డీ ఇస్తున్నట్లు డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ మహేష్ తెలిపారు. స్థానిక బ్రాంచ్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ సాధారణ డిపాజిట్లపై 7.8 శాతం వడ్డీని అందజేస్తున్నట్లు తెలిపారు. తమ బ్రాంచ్‌లో అతి తక్కువ అద్దెతో లాకర్ వసతి ఉందన్నారు. ప్రాసెసింగ్ డాక్యుమెంటే షన్, ఇతర చార్జీల భారం పూర్తిగా లేదన్నారు. బంగారం కుదువ పెట్టుకుని రుణాలు అంది స్తున్నామని, పట్టాదారు పాసుబుక్కు ఉన్న రైతులకు రైతు రుణాలు కూడా ఇస్తామన్నారు. డ్వాక్రా సంఘాలకు సకాలంలోనే రుణాలు ఇస్తామని తెలిపారు.

బీసీజీ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించండి



బీసీజీ వ్యాక్సిన్‌పై వివరిస్తున్న వైద్యాధికారి లోకేష్

పాలసముద్రం: అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్‌పై ప్రతి ఒక్కరిలో అవగాహన పెంచాలని వైద్యాధికారి లోకేష్ తెలిపారు. సోమవారం పాలసముద్రం దళితవాడలో బీసీజీ వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. బీసీజీ వ్యాక్సిన్ ప్రయోజనాలను తెలియజేయడంతో పాటు వ్యాక్సిన్ వేయించుకునేలా వైద్యసిబ్బంది ప్రోత్సహించాలన్నారు. ఈ వ్యాక్సిన్ వల్ల క్షయ వ్యాధి రాకుండా ఉండడంతో పాటు బీపీ, షుగ ర్‌ను నియంత్రించవచ్చని తెలిపారు. మధు మేహ బాధితులు, ధూమపానం అలవాటు ఉన్న వారు, క్షయ రోగితో దగ్గర సంబంధం ఉన్న వారు విధిగా వ్యాక్సిన్ వేయించుకోవాల న్నారు. లెప్రసీ(కుష్టు) సర్వేను పరిశీలించారు. ప్రతి ఇంటినీ సర్వే చేయడంతో పాటు సకాలం లో పూర్తి చేయాలని వైద్య సిబ్బందికి సూచిం చారు. సీజనల్ వ్యాధులపై కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో పీహె చ్‌సీ సూపర్‌వైజర్ సుశీల, మురళి, ఏఎన్‌ఎం రాధ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండమల్లీశునికి ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న ఎంపీపీ నాగరాణి

వెదురుకుప్పం: మండలంలోని డీఆర్‌ఎన్‌కం డ్రిగ సమీపంలో అరుణగిరిపై ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండమల్లీశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ఘనం గా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజామునే సుప్రభాత సేవతో స్వామివా రిని మేల్కొలిపి ధూపదీప నైవేద్యాలు సమరి ్పంచారు. అనంతరం కొండమల్లీశునికి పాలా భిషేకం చేశారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారిని సర్వాంగ సుందరం గా ముస్తాబు చేసి భక్తి ప్రపత్తులతో పూజలు చేశారు. భక్తులకు దర్శనభాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. ఇందులో భాగం గా ఆలయం ఆవరణలో ఉన్న పంచముఖ ఆం జనేయ స్వామికి పూజలు చేశారు. వెదురు కుప్పం ఎంపీపీ నాగరాణి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చు కున్నారు. ఆలయ ఆవరణలో చేపట్టిన సాం స్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కాలభైరవునికి చందనాలంకరణ



చందన అలంకారంలో స్వామివారు

నగరి : పట్టణంలోని కామాక్షి సమేత కరకంఠే శ్వర ఆలయంలో కాలభైరవ స్వామి వద్ద సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పాలు, పెరుగు, చందనము, పం చామృతం, పన్నీరు, విభూదితో ప్రత్యేక అభిషేం చేపట్టారు. అనంతరం స్వామివారికి చందన అలంకరణ చేశారు. భక్తులు మొక్కుబ డిగా ఇచ్చిన వడమాలలతో ప్రత్యేక అలం కరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

పులకితం.. భక్తి పరవశం

ఆడికృత్తికను పురస్కరించుకుని సోమవారం శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. విశేష పూజల్లో పాల్గొని పులకించారు. ఉపవాసదీక్ష లతో కావడి సమర్పించి పరవశించారు. శోభా యమానంగా అలంకరించిన షణ్ముఖుని సేవించుకున్నారు. నెమలి వాహనంపై విహ రిస్తున్న వేలాయుధపాణిని దర్శించుకుని పునీ తులయ్యారు.

- అట్టహాసంగా ఆడికృత్తిక వేడుకలు
- కిక్కిరిసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాలు
- కావడి సమర్పించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

నగరి : పట్టణంలో సోమవారం ఆడికృత్తిక వేడుకలు ఘనంగా జరిగాయి. హరోంహర నామస్మరణతో పట్టణం మార్మోగింది. ఆలయాలు భక్తులతో కిక్కి రిశాయి. ఏకాంబరకుప్పం సుబ్రమణ్యస్వామి ఆల యంలో భక్తులు కావళ్లతో క్యూకట్టారు. కొత్తపేట అగర వినాయ, శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో అభిషేకం నిర్వహించారు. కర కంఠేశ్వర స్వామి ఆలయంలోని సుబ్రమణ్యస్వామి సన్నిధిలో ప్రత్యేక అర్చనలు చేపట్టారు. తమిళనా డులోని తిరుత్తణి సుబ్రమణ్య స్వామి ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివెళ్లారు.

పుత్తూరులో..

పుత్తూరు: స్థానిక శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమ ణ్యేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి అలయ ఆవరణలో కొలువుదీర్చారు. పెద్ద సం ఖ్యలో తరలి వచ్చిన భక్తులు కావళ్లు సమర్పించు కున్నారు. పుత్తూరులోని సుబ్రమణ్యస్వామి, గొల్లప ల్లి గ్రామం వద్ద గల మురుగన్ ఆలయాల వద్ద భక్తు లకు విజయబాబు ఆధ్వర్యంలో అన్నప్రసాద విత రణ చేశారు.

నింద్రలో..

నింద్ర: మండలంలో సోమవారం అడి కృత్తిక పం డుగను ఘనంగా జరుపుకున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు కావళ్లతో స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



నింద్ర : కావళ్లతో భక్తుల ఊరేగింపు

విజయపురంలో..

విజయపురం : మండలంలో ఆడికృతిక వేడుకలు ఘనంగా జరిగాయి. తిరుత్తణికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివెళ్లారు.

హరోహర..

కార్వేటినగరం: మండల కేంద్రంలోని స్కంధపుష్క రిణి సమీపంలోని కుమార గిరిపై వెలసిన వల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రమణ్య స్వామి ఆలయంలో వార్షిక ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారం భమయ్యాయి. పురస్కరించుకుని సోమవారం భక్తి శ్రద్ధలతో కావళ్లతో వచ్చిన భక్తులు చేసిన హరోం హర నామస్మరణాలతో కుమారగిరి హోరెత్తాయి. ఈ సందర్భంగా ముత్తుమునస్వామిరెడ్డి, దేవారెడ్డి ఆధ్వర్యంలో 5 వేలమందికి పైగా భక్తులకు అన్న దానం చేశారు. అదేవిధంగా మునిప్రసాద్ 30 వేల లడ్డూలను భక్తులకు వితరణ చేశారు. అలాగే తిరుపతి వాసులు రోజా, ప్రసాద్ దంపతుల ఆధ్వ ర్యంలో అన్నప్రసాదాలను పంచిపెట్టారు. అదేవి ధంగా కార్వేటినగరం ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠ శాల 2000 సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్వామివారిని దర్శించు కున్న భక్తులకు దేవదాయ ఈఓ కృష్ణనాయక్ తీర్థప్ర సాదాలను అందించారు. కార్యక్రమంలో మాజీ ఆలయ అధ్యక్షుడు రవియాదవ్, శేఖర్‌రాజు, చందు రాజు, మాజీ ఎంపీపీ జనార్ధన్ రాజు, చెంగల్రాయ యాదవ్, అర్చకులు హరి, కుమారస్వామి ఆచారి, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి సారె సమర్పణ..

కుమారగిరిపై వెలసిన వల్లీ దేవసేన సమేత సుబ్ర మణ్యస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా పద్మసరస్సు ఎస్టీ కాలనీ వాసులు అమ్మవారికి ప్రత్యేక వాయిద్యాల నడుమ, బాణసంచా పేల్చు కుంటూ సారెను ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు.

కోలాహలం.. తెప్పోత్సవం

వార్షిక ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా జిల్లాలో ఎక్కడా లేనివిధంగా స్కంధపుష్కరిణిలో తెప్పోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. వల్లీదేవసేన సమేత శ్రీసుబ్రమణ్య స్వామివారిని పట్టువస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలతో ప్రత్యే కంగా అలంకరించి తెప్పలో కొలువుదీర్చారు. స్వామివారు పుష్కరిణి తెప్పపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. నగరి డీఎస్పీ ఎంఎన్ మూర్తి ఆదేశాల మేరకు సీఐ సత్యబాబు పర్యవేక్ష ణలో ఎస్‌ఐలు వెంకటకృష్ణ, భారతి, బందోబస్తు నిర్వహించారు.



కొత్తపేటలో సుబ్రహ్మణ్యేశ్వస్వామికి విశేషాలంకరణ

పాలసముద్రంలో..

పాలసముద్రం: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో హరోహర నామస్మరణతో మార్మో గాయి. భక్తులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉపవాసం ఉండి పసుపు దుస్తులు ధరించి కావళ్లను ఎత్తుకుని పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారి కుప్పం గ్రామంలో వెలసిన సుబ్రమణ్యస్వామి ఆల యంలో సమర్పించారు. మరికొందరు తిరుత్తణికి చెల్లించేందుకు వెళ్లారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: ఆడి కృత్తిక సందర్భంగా భక్తులు సుబ్రమణ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్వేటినగరం, తిరుత్తణిలోని సుబ్రమణ్య స్వామి ఆలయాలకు వెళ్లి కావళ్లు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని డీఆర్‌ఎన్‌కండ్రిగ గ్రామ సమీపంలోని అరుణగిరిపై ఉన్న బాల సుబ్ర మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక వేడుకలు నిర్వ హించారు.

జీడీనెల్లూరులో..

గంగాధర నెల్లూరు: మండలంలోని కోటగరం పం చాయతీ ఎట్టేరి వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆడికృత్తిక మహోత్సవంలో భాగంగా భక్తులు కావడి చెల్లించారు. భక్తుల సౌక ర్యార్థం 100 గొల్లపల్లి జైన్ ఫాం ఫ్రెష్ ఫ్యాక్టరీ, చిత్తూరు నగరానికి చెందిన ఓఎం రామదాసు దం పతుల ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. అలాగే సిద్దేశ్వర కొండలో భారీ సంఖ్యలో భక్తులు కావళ్లు చెల్లించారు. భక్తులకు తగిన ఏర్పాట్లు చేసి నట్లు ధర్మకర్త నరసింహారెడ్డి తెలిపారు.



పుత్తూరు : గొల్లపల్లె వద్ద భక్తులకు అన్నదానం







తెప్పపై విహరిస్తున్న శ్రీవల్లీదేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి, విజయపురం : కావళ్లతో వెళుతున్న భక్తులు, తిరుత్తణికి వెళుతున్న భక్తులు, నగరిలో కావళ్లతో ఊరేగింపుగా వెళుతున్న భక్తులు, పుత్తూరులో స్వామి అమ్మవార్లకు హారతి సమర్పిస్తున్న అర్చకుడు

ముందస్తు జాగ్రత్తలతోనే కుష్టు నివారణ



సూచనలు ఇస్తున్న ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ

వెదురుకుప్పం: ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కుష్టు వ్యాధిని సమూలంగా నియంత్రించ వచ్చని ఇన్‌చార్జ్ డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని నల్లవెంగన పల్లె గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నియంత్రణకు సిబ్బంది తీసుకుంటున్న చర్యలు, వైద్యసేవలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించడం ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే ఆస్కారం ఉందన్నారు. వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా స్పర్శ లేని రాగి రంగు మచ్చలు ఉంటే వ్యాధిని గుర్తించవచ్చన్నారు. వ్యాధి నిర్ధారణ అయ్యాక నివారణకు తీసుకోవాల్సిన సూచనలు, సలహాలను తప్పకుండా రోగులకు వివ రించాలని సూచించారు. అవగాహనతోనే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చన్నారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే వ్యాధి తీవ్రతను నియంత్రించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. నల్లవెంగనపల్లె విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలో 14 మందిని పరిశీలించినట్లు చెప్పారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్లు తప్పకుండా రికార్డు లను ఎప్పటికప్పుడు సక్రమంగా ఉంచుకోవాల న్నారు. రోజువారీ కార్యక్రమాలను నమోదు చేయడం ద్వారా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రామా ణికాన్ని, పనితీరును పెంచుకునేందుకు దోహదప డుతుందన్నారు. అదేవిధంగా గ్రామాల్లో బీసీజీ వ్యాక్సిన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించి అందరికీ ఇవ్వాలని సూచించారు. వ్యాక్సినేషన్‌లో మండలం ముందంజలో ఉందని వ్యక్తం చేశారు. కార్యక్రమం లో డీఎంఓ జాన్, మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్ గజేం ద్ర, ఆశ వర్కర్లు నారాయణమ్మ, సుమ, నాగభూ షణమ్మ పాల్గొన్నారు.

ఆపద మొక్కులవాడు సుబ్రమణేశ్వరుడు

కార్వేటినగరం(పెను మూరు): ఆయన కొంద రికి ఇలవేల్పు.. మరెంద రికో ఆపద మొక్కుల వాడు. కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల హృద యాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నాడు. సుమారు శతాబ్దకాలం గా స్వామివారు భక్తుల నుంచి పూజలు అందు కుంటున్నాడు. భరణి ఉత్సవం, ఆడికృత్తిక, వసం తోత్సవాలు కొండపై భక్తుల సందడితో వైభవంగా జరుగుతాయి. పెనుమూరు మండలానికి చెందిన భక్తులే కాకుండా పాకాల, వెదురుకుప్పం, శ్రీరంగ రాజపురం, పూతలపట్టు మండలాల నుంచి కూడా భక్తులు స్వామికి ప్రీతిపాత్రమైన కావళ్లు తీసుకొచ్చి, చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే వంశపా రంపర్యంగా కంచర్ల చక్రవర్తినాయుడు కుటుంబ సభ్యులు భరణి కావడి చెల్లించారు. అదే రోజు సాయంత్రం కన్నికలకొండ కింద కాపాలా ఉన్న ఇడింబి దేవతకు గ్రామస్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తారు. అలాగే పొంగళ్లు పెట్టి నైవేద్యం సమ ర్పిస్తారు. ప్రతి పౌర్ణమికి, ప్రతి మంగళ, శుక్రవారం సుబ్రమణేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.



భరణి కావళ్లతో భక్తులు

తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్‌కి సన్మానం



తహసీల్దార్ సన్మానిస్తున్న నాయకులు రెవెన్యూ సిబ్బంది

శ్రీరంగరాజపురం : చిత్తూరు జిల్లాలో ఎన్నికలకు వచ్చిన తహసీల్దార్లు మళ్లీ వారి జిల్లాలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఎస్ ఆర్ పురం తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ స్థానిక సర్పం చ్ అధికారులు, సిబ్బంది నాయకులు సంయుక్తం గా శాలువ కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్ఆర్‌పురం సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా అధికారులు నాయకులు శభాష్ అనే విధంగా తమ విధులను సక్రమంగా నిర్వహించచారని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ ఎస్ఆర్ పురం కేంద్రంలో రెవెన్యూ అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టి నాటి నుంచి నేటి వరకు డిప్యూటీ తహసీల్దార్ లోకనాథ్ పిళ్లై, రెవెన్యూ సిబ్బంది, సిబ్బంది టీం వర్క్ కృషి, పైస్థాయి అధికారులు, స్థానిక నాయకులు మండల స్థాయి అధికారులు, ప్రజల సహకారంతో విధులను సక్రమంగా నిర్వహించగలిగినట్లు అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లోక నాథ పిళ్లై, ఆర్ఐ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ నరసింహులు నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

బైక్-కారు ఢీ



గాయపడిన శివాజీ నాయుడు

శ్రీరంగరాజపురం: బైక్- కారు ఢీకొని విద్యుత్ ఉద్యోగికి గాయాలైన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. బోడిదేవరపల్లెకు శివాజీ నాయుడు విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. కొటార్లపల్లిలో కరెంట్ బిల్లుల వసూలు కోసం బయల్దేరారు. మార్గమధ్యలో కారు ఢీకొంది. ఈ ఘటనలో అతనికి గాయాలయ్యాయి.

వైఎస్సార్‌సీపీ నేత మృతికి నివాళి



బాధిత కుటుంబీకులను పరామర్శిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

నింద్ర : స్థానిక దళితవాడకు చెందిన మాజీ సర్పంచ్ వడివేలు కుమారుడు, వైఎస్సార్‌సీపీ నేత ధర్మా అనారోగ్యంతో ఆదివారం మృతి చెం దాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి సోమవారం నింద్రకు వెళ్లి మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబీకులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్య క్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన కార్య దర్శి శ్యామ్‌లాల్, ఎంపీపీ దీప, సర్పంచ్ బాబు రెడ్డి, నాయకులు సంపత్, సుబ్రమణ్యంయాదవ్ పాల్గొన్నారు.

రూ.3.34 లక్షలకు దుకాణాల వేలం



వేలం నిర్వహిస్తున్న కమిషనర్ కేఎల్‌ఎన్ రెడ్డి

పుత్తూరు: ద్రౌపదీ దేవి సమేత శ్రీధర్మరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పట్టణంలో తాత్కాలిక దుకాణాల నిర్వహణకు సోమవారం బహిరంగ వేలం నిర్వహించారు. ఈ మేరకు మున్సిపాలిటీకి రూ.3.34 లక్షల ఆదాయం వచ్చినట్లు కమిషనర్ కేఎల్‌ఎన్ రెడ్డి తెలిపారు. గేట్‌పుత్తూరుకు చెందిన వీఏ దినేష్ హెచ్చు పాటదారుడుగా నిలిచారని వెల్లడించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆగస్టు 11 నుంచి 25 వరకు 15 రోజుల పాటు మాత్రమే రుసుము వసూలు చేసుకునేందుక పాటదారుడికి అనుమతిచ్చినట్లు వివరించారు.

వెండి పాత్రల విరాళం

కాణిపాకం: కాణిపాకంలోని శ్రీవరసిద్ధివినాయక స్వామి దేవస్థానానికి సోమవారం కృష్ణపట్నం పోర్ట్ సీఈవో జగన్నాథరావు వెండిపాత్రలు విరాళంగా అం దజేశారు. వెండీదీప స్తంభాలు, వెండి చెంబులు 5, వెండి తట్ట 1, వెండి ప్రసాదం పాత్రలు 2 అందజే శారు. ఇవి మొత్తం 10కిలోలు ఉండగా రూ.10 లక్షలు విలువచేస్తాయని ఆలయ అధికారులు పేర్కొన్నారు. అనంతరం వారికి దర్శనభాగ్యం కల్పించారు.

హెపటైటిస్ లేని సమాజ స్థాపనే లక్ష్యం

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో 2030 నాటికి హెపటైటిస్ లేని సమాజ స్థాపనే లక్ష్యమని కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ అన్నారు. ప్రపంచ హెప టైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన హెపటైటిస్ అవగాహన బ్యానర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెపటైటిస్(కా లేయ) వ్యాధి చాలా ప్రమాదకరమైనదన్నారు. ఈ వ్యాధి లక్షణాలపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. హెపటైటిస్ వ్యాధి శుభ్రతలేని ఆహారం, నీరు, కలుషితమైన రక్తం వల్ల వ్యాపిస్తుంద న్నారు. వ్యాధి నియంత్రణలో జిల్లాలోని శిశువులకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో హెపటైటిస్-బి వాక్సిన్ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ వ్యాధి బారినపడకుండా తగు సూచనలను ప్రజలు తప్పక పాటిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ ప్రభావతి దేవి, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డీఐఓ డాక్టర్ హనుమంతరావు, ఎన్‌టీఆర్ వైద్య సేవ జిల్లా-కో ఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్, డాక్టర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

హెపటైటిస్ ప్రాణాంతకం

చిత్తూరు రూరల్ (కాణిపాకం): హెపటైటిస్ ఒక ప్రాణాంతక వైరల్ అంటు వ్యాధి అని డీఐఓ హనుమంతరావు అన్నారు. చిత్తూరు నగరంలో సోమవా రం ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆస్పత్రిలోని సిబ్బంది, గర్భిణులు, రోగులకు అవగాహన కల్పించారు. హెపటైటిస్ ప్రమాదకరమైన కాలేయ సంబంధిత అంటువ్యాధి అన్నారు. శుభ్రతలేని ఆహారం, తాగునీరు, కలుషిత రక్తం ద్వారా వ్యాధి ఇతరులకు సోకుతుంద న్నారు. వీటి నివారణకు ప్రభు త్వం ప్రత్యేక చొరవ చూపుతోందన్నారు. 2030 నాటికి హెపటైటిస్ లేని సమాజ స్థాపనే లక్ష్యమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు ఉషశ్రీ, రూప, కల్యాణ్, సిబ్బంది పాల్గొన్నారు.



బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్‌గాంధీ